ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 07.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని ICAR PUSA లో MS స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.
2. ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తారు.
3. దేశంలో గత పదకొండేళ్లలో పారదర్శక, పౌర కేంద్రితంగా స్పందించే పాలనా నమూనాను వృద్ధి చేసినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
4. 2025 ప్రపంచ క్రీడలు చైనాలోని చెంగ్డులో ఈరోజు ప్రారంభమవుతాయి.

---------------------------

**PM- CENTENARY CONFERENCE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని ICAR PUSA లో MS స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి మొట్టమొదటి MS స్వామినాథన్ ఆహారం, శాంతి పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. ఈ సదస్సు "సతతహరిత విప్లవం, జీవ ఆనందానికి మార్గం" అనే ఇతివృత్తంతో కొనసాగుతుంది.

ఇది అందరికీ ఆహారాన్ని అందించడంలో MS స్వామినాథన్ జీవితకాల అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈరోజు MS స్వామినాథన్ శత జయంతిని పురస్కరించుకొని, ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. స్వామినాథన్ జ్ఞానాన్ని, ఆహార భద్రత, వ్యవసాయ పరిశోధనల పట్ల

ఆయనకున్న నిబద్ధతను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కొనియాడుతున్నారని కూడా నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

---------------------

**PREZ-HANDLOOM DAY**

ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని జౌళీ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. శక్తివంతమైన చేనేత రంగాన్ని, దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక గుర్తింపులో ఆ రంగం సహకారాన్ని గౌరవించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్, జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా, జౌళి మంత్రిత్వ శాఖ కార్యదర్శి నీలం షమీ రావు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. వీరితో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 650 మంది నేత కార్మికులు, విదేశీ కొనుగోలుదారులు, ప్రముఖ వ్యక్తులు, ఎగుమతిదారులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ వేడుకలో సంత్ కబీర్ చేనేత అవార్డు, జాతీయ చేనేత అవార్డు వంటి ప్రతిష్టాత్మక అవార్డులను చేనేత రంగం వృద్ధికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ నేత కార్మికులకు అందజేస్తారు.

**NSD**

---------------------

**LS-RAILWAYS**

దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఈ ఏడాది మార్చి వరకు  41 వేల 676 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 278 కిలోమీటర్ల రైల్వే లైన్లు ప్రారంభించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న లోక్‌సభలో తెలిపారు. ఈశాన్య ప్రాంతంలో ఉన్న రైలు నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచడానికి  మొత్తం 777 కిలోమీటర్ల పొడవు గల 12 రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

గత మూడేళ్లలో ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ బృహత్ ప్రణాళిక కింద, 13 కొత్త లైన్లతోపాటు, ఈశాన్య ప్రాంతంలో మొత్తం ఒక వెయ్యి 790 కిలోమీటర్ల పొడవు గల 4 డబ్లింగ్ లైన్లను మంజూరు చేసినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

---------------------

**NEW PAR-ADJOURN**

బీహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(SIR), ఇతర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు నిన్న పార్లమెంటు ఉభయ సభలలో కార్యకలాపాలకు అంతరాయం కలిగించాయి. దీంతో లోక్‌సభ, రాజ్యసభలు ఈరోజుకి వాయిదా పడ్డాయి. రాజ్యాంగ, పార్లమెంటరీ విధానాలు, నియమాల ప్రకారం ప్రతి అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రతిపక్ష ఎంపీలు నిరంతరం నిరసన వ్యక్తం చేయడంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**SB KIRAN RIJIJU**

SIR సుప్రీంకోర్టులో విచారణలో ఉందని, దానిని సభలో చర్చించలేమని మంత్రి అన్నారు. SIR అంశాన్ని పార్లమెంటులో చర్చించడం అంటే నియమాలను ఉల్లంఘించడమేనని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ వంటి స్వయం ప్రతిపత్తి సంస్థల పనితీరుపై చర్చ నిర్వహించలేమని నియమాలు స్పష్టంగా ఉన్నాయని కిరణ్ రిజిజు ఉద్ఘాటించారు.

**NSD**

---------------------

**AYUSH WHO-WORKSHOP**

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ నిన్న ఘుజియాబాద్‌లో WHO - మూలికా ఔషధాల అంతర్జాతీయ నియంత్రణ, సహకార వర్క్ షాప్ ప్రారంభ సెషన్‌ను నిర్వహించింది. ఈ సమావేశం మూలికా ఔషధాల భద్రత, నియంత్రణ, సమర్థతపై దృష్టి

సారించింది. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ.... ఆయుష్ వ్యవస్థల శాస్త్రీయ ధ్రువీకరణ, ప్రపంచ ఆమోదం పట్ల భారత నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ వర్క్ షాప్ మూడు రోజుల పాటు జరుగుతుంది. WHO సభ్య దేశాలు, నియంత్రణ అధికారులు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, మూలికా ఔషధ పరిశ్రమ నుంచి సీనియర్ ప్రతినిధులు ఈ వర్క్ షాప్‌కు హాజరవుతున్నారు.

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**REV. PM-KARTAVYA BHAVAN**

దేశంలో గత పదకొండేళ్లలో పారదర్శకంగా, పౌర కేంద్రీతంగా స్పందించే పాలనా నమూనాను నిర్మించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న సాయంత్రం కర్తవ్యపథ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి.... దేశం సమగ్ర దృక్పథంతో రూపుదిద్దుకుంటోందని, పురోగతి ప్రతీ ప్రాంతానికి చేరుకుంటోందని అన్నారు.

**SB PM MODI**

దేశంలో 30 వేలకు పైగా పంచాయతీ భవనాలు, పేదల కోసం నాలుగు కోట్లకు పైగా ఇళ్ళు, 300 కొత్త వైద్య కళాశాలలు కూడా నిర్మించినట్లు నరేంద్రమోదీ పేర్కొన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ విజయగాథను లిఖించాలని ప్రధానమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.

కర్తవ్య భవన్ దేశ కలలను నెరవేర్చాలనే సంకల్పాన్ని కలిగి ఉందని, ఇది అభివృద్ధి చెందిన భారత్ విధానాలు, దిశను మార్గనిర్దేశం చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

---------------------

**REV. MEA-US TARIFF**

భారత్ పై అమెరికా 25 శాతం అదనపు సుంకాన్ని విధించడాన్ని అన్యాయమైన, అసమంజసమైన చర్య అని భారత్ పేర్కొంది. తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి భారత్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా ఇటీవల లక్ష్యంగా చేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ దిగుమతులు మార్కెట్ అంశాలపై ఆధారపడి ఉన్నాయనీ, భారత్ లోని 1.4 బిలియన్ల ప్రజలకు ఇంధన భద్రతను కల్పించే లక్ష్యంతోనే చేశామని, అలాగే ఈ అంశాలపై భారత్ ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసిందని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

**GTRI - TRUMP's TARRIF**

కాగా భారత దిగుమతులపై అమెరికా అదనపు సుంకాన్ని విధించడాన్ని ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ (GTRI) విమర్శించింది. మాస్కోతో వాణిజ్యానికి సంబంధించి అమెరికా తన మిత్రదేశాలు, చైనా పట్ల ఎంపిక చేసిన విధానాన్ని GTRI ప్రముఖంగా ప్రస్తావించింది.

**NSD**

---------------------

**UTTARAKAHND - DHARALI RELEIF OPERATIONS**

ఉత్తరాఖండ్ ఉత్తరకాశీ జిల్లా ధరాలిలోని విపత్తు ప్రభావిత ప్రాంతంలో, కేంద్ర, రాష్ట్ర సంస్థలు

యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నాయి. నిన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వరద విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలను కలుసుకుని వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

**SB PUSHKAR SINGH DHAMI**

**NSD**

**---------------------**

**IMD-WEATHER**

ఈరోజు బీహార్, జార్ఖండ్, సిక్కిం, కర్ణాటక తీరప్రాంతం, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 2-3 రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కొంకణ్, గోవా,ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**---------------------**

**WORLD GAMES** 2025

2025 ప్రపంచ క్రీడలు చైనాలోని చెంగ్డులో ఈరోజు ప్రారంభమవుతాయి. 18 మంది సభ్యుల భారత జట్టు ఈ క్రీడల్లో పోటీ పడనుంది. ఈ క్రీడలు ఈనెల 17వ తేదీ వరకు కొనసాగుతాయి. 1981 నుంచి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ క్రీడల్లో, ఒలింపిక్స్ లో చేర్చని క్రీడలను ప్రదర్శిస్తారు. ఈ ఏడాది 34 క్రీడలు, 60 విభాగాలలో 253 పతకాల ఈవెంట్లు జరుగుతాయి. ప్రపంచ క్రీడలు మొదలైనప్పటి నుంచి పోటీల్లో పాల్గొంటున్న భారత్, ఇప్పటివరకు ఒక స్వర్ణం, ఒక రజతం, మూడు కాంస్యాలు, మొత్తం ఐదు పతకాలను గెలుచుకుంది. ఈసారి భారత్ ఆర్చరీ, బిలియర్డ్స్, రోలర్ స్కేటింగ్, వుషు, రాకెట్ బాల్ అనే ఐదు క్రీడలలో పోటీ పడుతుంది.

**NSD**

--------------------

**LS-VAISHNAW OTT**

అశ్లీల కంటెంట్ ను ప్రదర్శించినందుకు 43 OTT ప్లాట్ ఫామ్ లను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**NSD**

--------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**PM - CENTENARY CONFERENCE**

Prime Minister Narendra Modi will inaugurate the M.S. Swaminathan Centenary International Conference at ICAR PUSA in New Delhi today. On the occasion, Mr. Modi will address the gathering and also confer the first M.S. Swaminathan Award for Food and Peace. The theme of the conference is "Evergreen Revolution, The Pathway to Biohappiness" which reflects Professor M.S Swaminathan's lifelong dedication to ensuring food for all. More from our correspondent:

**VC- HIN-ENG- AMAN**

***The award is being launched by the M.S. Swaminathan Research Foundation (MSSRF) and The World Academy of Sciences (TWAS) to honour the legacy of M S Swaminathan. This international award will recognise individuals from developing countries who have made contributions to improving food security and advancing climate justice, equity, and peace for vulnerable and marginalised communities. The event will provide an opportunity to scientists, policymakers, development professionals, and other stakeholders to discuss and deliberate on***

***furthering the principles of the conference's theme. WITH RAHISUDDIN, AMAN YADAV, AKASHVANI NEWS, NEW DELHI.***

Ahead of the inauguration of the conference, the Prime Minister in a social media post said that today is M.S. Swaminathan's birth centenary, making the programme even more special. He added that people around the world admire the scholarship of Dr. Swaminathan and his commitment to food security and agricultural research. The Prime Minister said that this conference will deliberate on the important theme of 'Evergreen Revolution, The Pathway to Biohappiness.'

**PREZ-HANDLOOM DAY**

President Droupadi Murmu will preside over the 11th National Handloom Day celebration in New Delhi today. The event, organized by the Ministry of Textiles, aims to honor India's vibrant handloom sector and its contribution to the country's rural economy and cultural identity. Approximately 650 weavers from across the country, foreign buyers, eminent personalities, exporters, and senior government officials will attend the function. Textile Minister Giriraj Singh, Minister of State for Textiles, Pabitra Margherita, and secretary of the Ministry of Textiles Neelam Shami Rao will be attending the function.

The celebration will include the presentation of prestigious awards, such as the Sant Kabir Handloom Award and National Handloom Award, to outstanding weavers who have made significant contributions to the sector's growth. The Sant Kabir Award carries a cash prize of 3.5 lakh rupees, while the National Handloom Award carries a cash prize of 2 lakh rupees.

**NEW PAR-ADJOURN**

Proceedings in both Houses of Parliament were disrupted yesterday by opposition parties over the issue of Special Intensive Revision conducted in Bihar and other issues, leading to adjournment of the Lok Sabha and the Rajya Sabha for the day.

Parliamentary Affairs Minister Kiren Rijiju expressed displeasure over the continuous protest by the opposition MPs saying that the government is ready for discussion on every issue as per the constitutional and

parliamentary procedures and rules. The Minister said, SIR is under sub-judice in the Supreme Court and it cannot be discussed in the House. He said, discussing the SIR issue in Parliament would mean breaking the rules and conventions. He further emphasized that rules are clear that discussion cannot be held on the working of autonomous bodies like Election Commission.

**LS-RAILWAYS**

A total of 278 kilometres of Railways lines have been commissioned in the North Eastern Region till March this year with an expenditure of 41 thousand 676 crore rupees. This was stated by the Railways Minister Ashwini Vaishnaw in a written reply in the Lok Sabha today. He said, 12 Railway projects of a total length of 777 kilometers have been sanctioned to augment and increase line capacity of the rail network situated in the NorthEast Region. The commissioned projects include Bogibeel Bridge, Agartala-Sabroom new line, Lumding-Hojai and New Bongaigaon-Agthori doubling of line among others. The Minister stated that 13 new lines, and 4 doubling of line of total length one thousand 790 kilometres in the North East Region have been sanctioned under PM Gati Shakti National Master Plan during the last three years.

**AYUSH WHO-WORKSHOP**

The Ministry of Ayush in collaboration with the World Health Organization today hosted the inaugural session of the WHO -International Regulatory Cooperation for Herbal Medicines Workshop in Ghaziabad. The inaugural session of the workshop focused on Safety and Regulation of Herbal Medicines and Efficacy and the Intended Use of Herbal Medicines. Speaking on the occasion, Secretary of the Ministry of Ayush, Vaidya Rajesh Kotecha reaffirmed India’s commitment to scientific validation and global acceptance of Ayush systems. The three-day workshop aims to deliberate on regulatory convergence, quality assurance, and the clinical relevance of herbal medicines in traditional systems of healthcare. Senior representatives from WHO Member States, regulatory authorities, academia, research bodies, and the herbal medicine industry are also attending the workshop.

**GTRI - TRUMP's TARRIF**

The Global Trade Research Institute (GTRI) criticized the United States' decision to impose an additional 25 per cent tariff on Indian imports, calling it hypocritical and highlighting Washington's selective approach toward its allies in relation to trade with Moscow. This criticism follows the U.S. announcement of a new 25 per cent levy on Indian goods, on top of an existing 25 per cent tariff, raising the total duty to 50 per cent, effective from August 27.

In a statement, GTRI cited data showing that China imported 62.6 billion dollars worth of Russian oil in 2024, exceeding India's 52.7 billion dollars. Despite this, Beijing has not faced any punitive tariffs. The institute further noted that the U.S. has ignored the European Union's 39.1 billion dollars in imports from Russia in 2024, including 25.2 billion dollars worth of oil. It also revealed that the U.S. itself imported 3.3 billion dollars in strategic materials from Russia during the same period.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) predicted heavy to very heavy rainfall in parts of Bihar, Jharkhand, Sikkim, Coastal and South Interior Karnataka, Sub Himalayan West Bengal, Himachal Pradesh, Kerala and North-eastern region tomorrow. The weather department has also forecast thunderstorm accompanied with lighting at places over Konkan and Goa, Andhra Pradesh, Chhattisgarh, Telangana and Uttarakhand during the next 2-3 days.

**WORLD GAMES 2025**

An 18-member Indian team is set to compete in the World Games 2025, starting today and running until August 17 in Chengdu, China. The World Games, held every four years since 1981, showcase sports not included in the Olympic program. This year's edition will feature 253 medal events across 34 sports and 60 disciplines.

India has been participating in the World Games since the inaugural edition in 1981 and has won a total of five medals to date including one gold, one silver, and three bronze. The country's only gold medal came in 2013, when Aditya Mehta triumphed in billiards.

This time India will compete in five sports, Archery, Billiards, Roller Skating, Wushu, and Racquetball.

The contingent will aim to improve its medal tally and make a strong impact at the 12th edition of the Games.

**REV. PM-KARTAVYA BHAVAN**

Prime Minister Narendra Modi has said that in the past 11 years, India has built a governance model that is transparent, responsive and citizen-centric. Addressing a public programme in Kartavyapath this evening, Mr Modi said, India is being shaped by a holistic vision, where progress reaches every region. He mentioned that more than 30 thousand Panchayat buildings, more than four crore houses for the poor and 300 new medical colleges have also been built in the country. The Prime Minister called on people to make India the world's third-largest economy and script the success story of Make in India and Aatmanirbhar Bharat. He said, Kartavya Bhavan embodies the resolve to fulfil the nation's dreams and it will guide the policies and direction of a developed India. The Prime Minister said, Kartavya Bhavan is a state-of-the-art facility that is designed to enhance governance by bringing together multiple ministries and departments under one roof.

**REV. MEA-US TARIFF**

India today reiterated its response against the United States **additional** tariff imposition saying that the actions are unfair, unjustified and unreasonable. **This comes after United States President Donald Trump imposed an additional tariff of 25 per cent on India.** In a statement, the Ministry of External Affairs said that India will take all actions necessary to protect its national interests. **Highligting that the United States has recently targeted India's oil imports from Russia, the MEA said that New Delhi has already made clear its position on these issues, including the fact that country's imports are based on market factors and done with the overall objective of ensuring the energy security of 1.4 billion people of India.** The Ministry said that it is extremely unfortunate that the US should choose to impose additional tariffs on India for actions that several other countries are also taking in their own national interest. The United States has in recent days targeted India's oil imports from Russia.

**GTRI - TRUMP's TARRIF**

The Global Trade Research Institute (GTRI) criticized the United States' decision to impose an additional 25 per cent tariff on Indian imports, calling it hypocritical and highlighting Washington's selective approach toward its allies in relation to trade with Moscow. This criticism follows the U.S. announcement of a new 25 per cent levy on Indian goods, on top of an existing 25 per cent tariff, raising the total duty to 50 per cent, effective from August 27.

In a statement, GTRI cited data showing that China imported 62.6 billion dollars worth of Russian oil in 2024, exceeding India's 52.7 billion dollars. Despite this, Beijing has not faced any punitive tariffs. The institute further noted that the U.S. has ignored the European Union's 39.1 billion dollars in imports from Russia in 2024, including 25.2 billion dollars worth of oil. It also revealed that the U.S. itself imported 3.3 billion dollars in strategic materials from Russia during the same period.